భూ నిర్వాసితులకు న్యాయం చేస్తాం

మంచి ధర వచ్చేలా చర్యలు తీసుకుంటాం

నిర్వాసితుల సమన్వయ సమావేశంలో కలెక్టర్

భూ నిర్వాసితులతో మాట్లడుతున్న ఖమ్మం కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్

మామిళ్లగూడెం, ఆగస్టు 20: భూ నిర్వాసితులకు ప్రభుత్వ పరంగా న్యాయం జరిగేలా చర్యలు చేపట్టినున్నట్లు ఖమ్మం కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ తెలిపారు. మంచి ధర వచ్చేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఖమ్మం – దేవరపల్లి నేషనల్ హైవే ధంసలాపురం భూ నిర్వాసితులతో కలెక్టరేట్‌లో మంగళవారం ఏర్పాటుచేసిన సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఖమ్మం – దేవరపల్లి జాతీయ రహదారి ప్రాజెక్టు ఖమ్మం నగరాన్ని దాటి ధంసలాపురం మీదుగా వెళ్తున్నందున ధంసలాపురం వద్ద ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లను జాతీయ రహదారికి ప్రతిపాదించినట్లు వివరించారు. 1.38 ఎకరాల భూసేకరణకు చర్యలు తీసుకున్నామన్నారు. ఇందులో 14 మందికి చెందిన వ్యవసాయ, వ్యవసాయేతర భూములు ఉన్నట్లు తెలిపారు. గతంలో మాదిరిగానే భూమి కోల్పోయిన వారికి మంచి ధర వచ్చేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ స్వామి, అధికారులు పాల్గొన్నారు.

ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పూర్తి చేయాలి

ఓటరు జాబితా సవరణ–2025 ప్రక్రియను షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలని కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అధికారులకు సూచించారు. 'ఓటరు జాబితా సవరణ – ప్రజావాణి అర్జీల పరిష్కారం'పై కలెక్టరేట్‌లో మంగళవారం ఏర్పాటుచేసిన అధికారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అర్హతగల ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పొందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ నెల 20 నుంచి అక్టోబర్ 18 వరకు బూత్ స్థాయి అధికారులతో ఇంటింటి వెరిఫికేషన్, పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్, సెక్షన్ల రికాస్టింగ్ తదితర ప్రక్రియలు పూర్తియ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డిసెంబర్ 24 వరకు అభ్యంతరాలు స్వీకరించాలని, 2025 జనవరి 6న తుది జాబితాను ప్రకటించాలని సూచించారు. అలాగే, మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమానికి స్పందన బాగుందని, కలెక్టరేట్‌కు వచ్చే అర్జీలు చాలా వరకూ తగ్గాయని కలెక్టర్ తెలిపారు. నమ్మకంతో వచ్చే అర్జీదారులకు న్యాయం చేయాలని సూచించారు. ఎంపీడీవో కార్యాలయాల్లో ప్రజాపాలన కౌంటర్లు ప్రారంభించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్, డీఆర్డీవో సన్యాసయ్య, డీఆర్‌వో రాజేశ్వరి, కల్లూరు ఆర్డీవో రాజేందర్, తహసీల్దార్లు, నాయబ్ తహసీల్దార్లు పాల్గొన్నారు.

వార్డెన్లు జాబ్ చార్ట్ ప్రకారం పనిచేయాలి : ఏసీ

షాపులను తనిఖీ చేస్తున్న అదనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్

మామిళ్లగూడెం, ఆగస్టు 20 : వసతి గృహ సంక్షేమాధికారులు (వార్డెన్లు) జాబ్ చార్ట్ ప్రకారం సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని అదనపు కలెక్టర్ (ఏసీ) మధుసూదన్‌నాయక్ సూచించారు. వసతిగృహాల నిర్వహణపై వివిధ సంక్షేమ శాఖల వసతి వార్డెన్లలతో కలెక్టరేట్‌లో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. హాస్టళ్లలో వసతి పొందుతున్న విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత సంక్షేమాధికారులపై ఉందని అన్నారు. విద్యార్థుల బాగోగులు చూస్తూ ప్రధాన కార్యస్థానాల్లో ఉండాలని ఆదేశించారు. వసతిగృహాల్లో కనీస మౌలిక వసతులు కల్పించాలని, పరిశుభ్రత పాటించాలని సూచించారు. విద్యార్థుల చదువుపై దృష్టి పెట్టాలని, మెనూ ప్రకారం భోజనం అందించాలని, మెడికల్ చెకప్‌లు చేయించాలని ఆదేశించారు. డీడీలు కస్తాల సత్యనారాయణ, విజయలక్ష్మి, మహమూది పాల్గొన్నారు.

డీలర్ల సమస్యలపై అదనపు కలెక్టర్‌కు వినతి

రఘునాథపాలెం, ఆగస్టు 20: ఖమ్మం జిల్లాలో రేషన్ డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యలను అసోసియేషన్ నాయకులు మంగళవారం అదనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా పలు సమస్యలను ఆయనకు తెలియజేశారు. వాటిని పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు. ప్రతి నెలా ఒకటో తేదీలోపు రేషన్ బియ్యం షాపులకు పంపిణీ జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బానోతు వెంకన్న, ప్రధాన కార్యదర్శి షేక్ జానిమియా, వర్కింగ్ ప్రెసిడెంట్ దొండ దుర్గయ్య, కొణిజర్ల కార్యదర్శి బాబూరావు పాల్గొన్నారు.

రేషన్ షాపులను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

ఖమ్మం అర్బన్ పరిధిలోని పలు రేషన్ దుకాణాలను అదనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్, ఆథరైజేషన్ వంటివి పరిశీలించారు. రిజిస్టర్‌కు అనుగుణంగా షాపులో స్టాకు సరిగ్గా ఉన్నదో లేదో అనే అంశాలను తనిఖీ చేశారు. షాపులో ఉన్న పలు రకాల కిరాణా సరుకులపై డీలర్లను మందలించారు. కలెక్టరేట్ ఆర్ఐ రవి పాల్గొన్నారు.

కోల్‌కతా ఘటనపై 'న్యూరిడ్జ్' విద్యార్థుల ర్యాలీ

ఖమ్మం ఎడ్యుకేషన్, ఆగస్టు 20: కోల్‌కతాలో దారుణంగా హత్యాచారానికి గురైన డాక్టర్ మౌమిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ నగరంలోని న్యూరిడ్జ్ పాఠశాల విద్యార్థులు ఖమ్మంలో మంగళవారం ర్యాలీ నిర్వహించారు. నిందితులను కఠినంగా శిక్షించాలంటూ ఈ సందర్భంగా వారు నినాదాలు చేశారు. కరస్పాండెంట్ కాపూరి పద్మావతి పాల్గొన్నారు.

బీఆర్ఏవోయూ పీజీ పరీక్షలు ప్రారంభం

ఖమ్మం ఎడ్యుకేషన్, ఆగస్టు 20: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ (బీఆర్ఏవోయూ) పీజీ ద్వితీయ సంవత్సరం పరీక్షలు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఖమ్మంలోని ఎస్ఆర్‌అండ్‌బీజీఎన్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్షలు నిర్వహించారు. వివిధ విభాగాల్లో 650 మంది విద్యార్థులకుగాను 550 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు కోఆర్డినేటర్ వీరన్న తెలిపారు.

కొనసాగుతున్న ఫార్మా డీ పరీక్షలు

ఖమ్మం ఎడ్యుకేషన్, ఆగస్టు 20: జిల్లాలోని ప్రైవేట్ ఫార్మసీ కళాశాలల్లో చదువుతున్న ఫార్మా డీ విద్యార్థులకు జంబ్లింగ్ విధానంలో ఖమ్మంలోని ఎస్ఆర్‌అండ్‌బీజీఎన్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పరీక్షలు కొనసాగుతున్నాయి. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు వీటిని నిర్వహిస్తున్నారు. రెండు కళాశాలలకు చెందిన 85 మంది విద్యార్థులు మంగళవారం హాజరయ్యారు.

అటానమస్ పీజీ పరీక్షలు ప్రారంభం

ఖమ్మం ఎడ్యుకేషన్, ఆగస్టు 20: ఖమ్మం ఎస్ఆర్‌అండ్‌బీజీఎన్‌ఆర్ అటానమస్ కళాశాలలో పీజీ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు నాలుగో సెమిస్టర్ పరీక్షలు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు వీటిని నిర్వహిస్తున్నా. మంగళవారం 300 మంది విద్యార్థులు హాజరయ్యారు.

కరాటే విద్యార్థినికి రూ.10 వేల ఆర్థిక సాయం

రఘునాథపాలెం, ఆగస్టు 20: అంతర్జాతీయ స్థాయిలో నేపాల్‌లో జరిగే కరాటే పోటీల్లో పాల్గొనేందుకు ఆర్థిక ఇబ్బందులు పడుతున్న విద్యార్థినికి జిల్లా మహిళా ప్రాంగణాధికారి విజేత తన విజేత ఫౌండేషన్ ద్వారా మంగళవారం రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. ముదిగొండ కేజీబీవీలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న చల్లగొండ అభినయశ్రీ ఈ నెల 30 నుంచి సెప్టెంబర్ 9 వరకు నేపాల్‌లో అంతర్జాతీయ స్థాయి కరాటే పోటీలకు ఎంపికైంది. ఈ సందర్భంగా విజేత మాట్లాడుతూ.. ప్రతిభ గల ఈ విద్యార్థినిని ప్రోత్సహించేందుకు ఆర్థిక సాయం చేసినట్లు తెలిపారు. పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ చాటాలని కోరారు. దేశానికి, జిల్లాకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. కరాటే శిక్షకుడు రామకృష్ణ పాల్గొన్నారు.

రైలులో మర్చిపోయిన లాప్‌టాప్ అప్పగింత

మధిర, ఆగస్టు 20 : రైలులో మరిచిపోయిన లాప్‌టాప్‌ను మధిర రైల్వే పోలీసు అధికారులు మంగళవారం అప్పగించారు. సోమవారం ఉదయం గుంటూరు నుంచి సికింద్రాబాద్ వెళ్లే గోల్కొండ ఎక్స్‌ప్రెస్‌లో మధిరకు చెందిన దేవిశెట్టి రంగారావు విజయవాడ నుంచి మధిర ప్రయాణం చేసే క్రమంలో తన లాప్‌టాప్‌ను మరిచిపోయి మధిరలో దిగిపోయాడు. దీంతో మధిర రైల్వే పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేశాడు. గోల్కొండ ఎక్స్‌ప్రెస్ అప్పటికే రైలు బండి సికింద్రాబాద్ చేరుకుంది. తిరిగి సికింద్రాబాద్ నుంచి భాగ్యనగర్ ఎక్స్‌ప్రెస్‌గా మారి సిర్పూర్ కాగజ్నగర్ బయలుదేరి వెళ్లింది. రైల్లో మరిచిపోయిన లాప్‌టాప్ బ్యాగు సంబంధించి సమాచారాన్ని ఖాజీపేట ఎస్‌బీ హెడ్‌కానిస్టేబుల్ లక్ష్మారెడ్డికి మధిర రైల్వే ఔట్‌పోస్టు ఇన్‌చార్జి ఎస్.వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. ఖాజీపేట రైల్వేస్టేషన్‌కు రైలు చేరుకోగానే రైల్వే పోలీసులు వారు ఇచ్చిన సమాచారం మేరకు రైలు కంపార్ట్‌మెంట్‌ను పరిశీలించి లాప్‌టాప్ బ్యాగ్‌ను గుర్తించారు. మంగళవారం ఉదయం మరిచిపోయిన లాప్‌టాప్‌ను దేవిశెట్టి రంగారావుకు అప్పగించారు. పోయిందనుకున్న లాప్‌టాప్‌ను తిరిగివ్వడంతో రైల్వే పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds
WANTED
★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-325792-All
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలను ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులను హెచ్చరించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిముతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ముదిగొండ సీఐగా మురళి బాధ్యతల స్వీకరణ

ముదిగొండ, ఆగస్టు 20 : ముదిగొండ పోలీస్‌స్టేషన్ సీఐగా వడ్డేపల్లి మురళి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఎస్‌హెచ్‌వోగా ఎస్ఐ ఉండగా ఇటీవల స్టేషన్‌ను అప్‌గ్రేడ్ చేసి ఇన్‌స్పెక్టర్‌ను ఎస్‌హెచ్‌వోగా నియమించారు. మండల పరిధి విస్తృతంగా ఉండడంతోపాటు గతంతో పోలిస్తే జనాభా, క్రైమ్ రేటు పెరుగుతుండడంతో స్టేషన్ స్థాయిని పెంచారు. మల్టీజోన్–1 ఐజీ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో మధిర సీఐగా పనిచేసిన మురళి క్రైంబ్రాంచ్‌లో విధులు నిర్వహిస్తూ బదిలీపై వచ్చారు. మండలంలో నెలకొన్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చూస్తానని సీఐ ఈ సందర్భంగా తెలిపారు.

నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చిన్నా పెద్దా మరియు పత్రికా సంప్రదింపులో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

సీజనల్ వ్యాధులపై అవగాహన పెంచాలి : డీఎంహెచ్‌వో

చింతకాని పీహెచ్‌సీలో జ్వరపీడితులతో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో

చింతకాని, ఆగస్టు 20 : పల్లెల్లో సీజనల్ వ్యాధుల వ్యాప్తిపై అవగాహన కల్పిస్తూ... రోగులకు మెరుగైన వైద్యసేవలందించాలని జిల్లా వైద్యారోగ్యశాఖాధికారి డాక్టర్ వరికూటి సుబ్బారావు అన్నారు. మంగళవారం చింతకాని మండలంలోని లచ్చగూడెం, నేరడ, కోమట్లగూడెం, చింతకాని తదితర గ్రామాల్లో పర్యటించారు. జ్వర వ్యాప్తి తీవ్రంగా ఉన్న కాలనీలను పరిశీలించి రోగులకు అందుతున్న వైద్యసేవలపై ఆరా తీశారు. గ్రామాల్లోని పారిశుద్ధ్యం తీరు పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంటింటా జ్వర సర్వే జరుగుతున్న తీరును పరిశీలించి వైద్యసిబ్బందిని మందలించారు. సీజనల్ వ్యాధుల వ్యాప్తి, పరిశుభ్రత పట్ల పరిజ్ఞానంపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధికారులదేనని అన్నారు. నేరడ, కోమట్లగూడెం గ్రామాల్లో విపరీతంగా వ్యాపిస్తున్న జ్వరాలపై నేరడ పల్లె దవాఖాన సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వైద్యసిబ్బంది పని తీరును మెరుగుపరచుకోవాలని, నిత్యం రోగులకు అందుబాటులో ఉంటూ అవసరాన్ని బట్టి వారి కాలనీల్లోనే హెల్త్‌క్యాంప్‌లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. చింతకాని పీహెచ్‌సీలో ఆకస్మిక తనిఖీ చేసి పలు వార్డులను సందర్శించి ప్రసవాల వివరాలు, వైద్యసేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశ కార్యకర్తలు ఇంటింటి జ్వర సర్వే నిర్వహించాలని, రోగుల ఇంటికెళ్లి ఆరోగ్య సూచనలు ఇవ్వాలని ఏఎన్‌ఎంలకు సూచించారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి మహ్మద్ ఆల్తాఫ్, ఎంపీడీవో రేబెల్లి రామయ్య, పల్లె దవాఖాన వైద్యులు, సీహెచ్‌వో వీరేందర్, సూపర్‌వైజర్ వేమిశెట్టి కృష్ణారావు, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళ పై లైంగికదాడి

రఘునాథపాలెం, ఆగస్టు 20: ఓ మహిళ సహాయంతో మరో మహిళపై బలవంతంగా లైంగికదాడి చేసిన వ్యక్తిపై ఖానాపురం హవేలీ పోలీసులు మంగళవారం కేసు నమోదు చేశారు. ఆలస్యంగా వెలుగుచూసిన ఈ ఘటనపై సీఐ భానుప్రకాశ్ వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం పాండురంగాపురానికి చెందిన అంజమ్మ అనే మహిళ తన ఇంటి పక్కన ఉండే మరో మహిళను కూలి పనులకు తీసుకెళ్లింది. ఈ క్రమంలో ఓ వ్యక్తి వచ్చాడు. తన ఇంట్లో పని ఉందని చెప్పాడు. దీంతో అంజమ్మ, ఆ మహిళ కలిసి సదరు వ్యక్తి బైక్ ఎక్కారు. అతడు వారిని ముదిగొండ మండలంలోని ఓ గ్రామ శివారుకు తీసుకెళ్లాడు. అక్కడ సదరు వ్యక్తితో కలిసి అంజమ్మ మద్యం తాగింది. కాసేపటికి ఆ మహిళ చేతులను అంజమ్మ బలవంతంగా పట్టి ఉంచింది. దీంతో సదరు వ్యక్తి.. ఆ మహిళపై లైంగికదాడి చేశాడు. ఈ నెల 12వ తేదీన ఈ జరిగిన ఘటనపై బాధితురాలు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు మంగళవారం కేసు నమోదు చేసినట్లు ఖానాపురం హవేలీ పోలీసులు తెలిపారు.

విద్యార్థులకు ప్లేట్ల అందజేత

బోనకల్లు, ఆగస్టు 20 : ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు చేయూత అందించాలని ఐకేపీ ఏపీఎం పద్మలత కోరారు. మంగళవారం ముష్టికుంట్ల ప్రాథమిక పాఠశాలలో రిటైర్డు ఉపాధ్యాయుడు పిల్లలమర్రి వెంకటేశ్వరరావు జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు 50మంది విద్యార్థులకు భోజనం ప్లేట్లను అందజేశారు. హెచ్ఎం పద్మ, అరుణకుమారి, పీ.వీ.అప్పారావు, రవి, రాంబాబు, ఐఈడీ టీచర్ రాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పలువురికి పరామర్శ

చలగుళ్ల కృష్ణయ్యను పరామర్శిస్తున్న సండ్ర

సత్తుపల్లిటౌన్, ఆగస్టు 20: డీసీసీబీ డైరెక్టర్ చలగుళ్ల కృష్ణయ్య, తుంబూరు గ్రామానికి చెందిన తుంబూరు సొసైటీ చైర్మన్ చిలుకుర్తి కృష్ణమూర్తి ఇటీవల అనారోగ్యానికి గురికాగా మంగళవారం వారి నివాసాలకు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య వెళ్లి పరామర్శించారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, బీఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు యాగంటి శ్రీనివాసరావు, రఫీ, కొత్తూరు ఉమా, దొడ్డా శంకర్‌రావు, మాధురి మధు, తుంబూరు దామోదర్‌రెడ్డి, అద్దంకి అనిల్, షేక్ దావుద్ ఉన్నారు.

వైద్యశిబిరం విజయవంతం

పాతర్లపాడులో వైద్యపరీక్షలు చేస్తున్న డాక్టర్ ఆల్తాఫ్

చింతకాని, ఆగస్టు 20 : మండల పరిధిలోని పాతర్లపాడు గ్రామంలో మంగళవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. చింతకాని పీహెచ్‌సీ డాక్టర్ ఆల్తాఫ్ ఆధ్వర్యంలో గ్రామస్తులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. 109 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు. సూపర్‌వైజర్ వేమిశెట్టి కృష్ణారావు, పల్లె దవాఖాన సిబ్బంది పాల్గొన్నారు.

మధిర ఏడీఏ బదిలీ

మధిర, ఆగస్టు 20 : మధిర వ్యవసాయశాఖ అసిస్టెంట్ డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న కొంగర వెంకటేశ్వరరావు మంగళవారం ఖమ్మంఅర్బన్ ఏడీఏగా బదిలీ అయ్యారు. కూసుమంచి ఏడీఏగా పని చేస్తున్న విజయచంద్ర మధిరకు బదిలీపై రానున్నారు.

పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

మధిర, ఆగస్టు 20 : పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని మండల విద్యాశాఖ అధికారి వై.ప్రభాకర్‌రావు అన్నారు. మంగళవారం టీవీఎం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పనికిరాని ప్లాస్టిక్ బాటిల్స్‌ను వృథాగా పారవేయకుండా వాటి సహాయంతో ఫ్లవర్ బోకేలను, బోధనోపకరణ వస్తువులు తయారు చేయడం ఎలా అని హిందీ ఉపాధ్యాయురాలు బేగం నేర్పించారు. ప్లాస్టిక్ వస్తువుల వాడకం తగ్గించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాటూరు పాఠశాలను సందర్శించిన ఎంఈవో

మధిర రూరల్, ఆగస్టు 20 : మండల పరిధిలోని మాటూరు ఉన్నత పాఠశాలను ఎంఈవో వై.ప్రభాకర్ మంగళవారం సందర్శించారు. కిచెన్ గార్డెన్‌ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మొక్కల ఎదుగుదలకు కోసం ప్రత్యేకంగా మట్టిని తోలించడమే కాకుండా పాఠశాల విద్యార్థులతో కమిటీ ఏర్పాటు చేసి సంరక్షణ కోసం ఫెన్సింగ్ ఏర్పాటు చేసినందుకు పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలి

ఎర్రుపాలెం, ఆగస్టు 20 : ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలని పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.రంగారావు పేర్కొన్నారు. మంగళవారం పీఆర్‌టీయూ ఎర్రుపాలెం మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయుల నుంచి పీఆర్‌టీయూ సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని, జనరల్ ఫండ్ క్యాంపెన్‌ను నిర్వహించారు. ఎస్.సంగిరెడ్డి, పీ.బాలకృష్ణ, ఆర్.బ్రహ్మారెడ్డి, గురునాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

ఏవో బాధ్యతల స్వీకరణ

ఎర్రుపాలెం, ఆగస్టు 20 : మండల వ్యవసాయాధికారిగా మండుల రాధ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రుణమాఫీపై రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వివిధ కారణాలతో రుణమాఫీ కానీ రైతుల వివరాలను సేకరించి ఆన్‌లైన్‌లో ఉన్నతాధికారులకు నివేదికలు పంపించి అర్హులైన రైతులందరికీ రుణమాఫీ అయ్యేలా కృషి చేస్తామన్నారు.

రాజీవ్‌గాంధీకి నివాళి

కూసుమంచి, ఆగస్టు 20 : దేశంలో ఐటీ రంగాన్ని ప్రపంచానికి దీటుగా అందించి నేటి యువతరానికి ఆదర్శంగా నిలిచిన మహనీయుడు స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ అని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం కూసుమంచిలోని రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద జయంతి సందర్భంగా ఎంపీ రామసహాయం రఘురారెడ్డితో కలిసి రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మట్టి గురవయ్య, సీతారాములు, రవికుమార్, శ్రీనివాస్, వెంకటరెడ్డి, గోపాల్‌రావు పాల్గొన్నారు.

అర్హులందరికీ రుణమాఫీ వర్తింపజేయాలి

ఖమ్మంరూరల్, ఆగస్టు 20 : అర్హత కలిగిన ప్రతి రైతుకు పంటల రుణమాఫీ వర్తింపజేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు భూక్యా వీరభద్రం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పార్టీ నాయకులు, రైతులతో కలిసి ఏదులాపురం సొసైటీని సందర్శించారు. సొసైటీ బాధ్యులకు వినతిపత్రం అందజేశారు. సంఘం పరిధిలో పంట రుణాలు తీసుకున్న రైతులు 3,200 మంది ఉంటే 1,500 మందికి కూడా రుణమాఫీ కాకపోవడం సిగ్గుచేటన్నారు. రైతులను ఇబ్బందికి గురిచేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో రైతులు గోంగూర వెంకట్, శ్రావణి, బండి లింగయ్య, బానోత్ వీరభద్రం, భూక్యా బాలరాజ్, రమేష్, నాగమణి, ఉపేంద్రయ్య పాల్గొన్నారు.

'న్యూఇరా'లో మాక్ పోలింగ్



ఓటు ఎలా వేయాలో విద్యార్థులకు వివరిస్తున్న డైరెక్టర్ భూమేశ్వరరావు

ఖమ్మం ఎడ్యుకేషన్, ఆగస్టు 20: ఖమ్మంలోని న్యూఇరా పాఠశాల విద్యార్థులకు మంగళవారం మాక్ పోలింగ్ నిర్వహించారు. ప్రజాస్వామ్యంలో ఓటు విలువను విద్యార్థులకు తెలియజేయడం, విద్యార్థి నాయకుడి ఎన్నిక కోసం ఓటర్ల జాబితా రూపొందించడం, అభ్యర్థులకు గుర్తులు కేటాయించడం, ఓటు వేయించడం వంటి ప్రక్రియలన్నింటినీ పకడ్బందీగా నిర్వహించారు. కాగా, ఎస్‌పీఎల్‌గా కార్తికేయ, ఏఎస్‌పీఎల్‌గా ఐశ్వర్యలను ఎన్నుకున్నట్లు పాఠశాల డైరెక్టర్ భూమేశ్వరరావు తెలిపారు. విద్యార్థులను చైర్మన్ ఐవీ రమణారావు అభినందించారు.

'ఉత్తరాల వల్ల బంధాల విలువలు తెలుస్తాయి'

ఖమ్మం ఎడ్యుకేషన్, ఆగస్టు 20: ఉత్తరాలు రాయడం, చదవడం వల్ల బంధాల విలువలు తెలుస్తాయని మోమినాన్ పాఠశాల హెచ్ఎం జనకి అన్నారు. పత్తిపాక ఫౌండేషన్, గరిపల్లి ట్రస్ట్ ఆధ్వర్యంలో నగరంలోని మోమినాన్ ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం నిర్వహించిన 'విద్యార్థులతో అవ్వాతాతలకు ఉత్తరాలు రాయించే కార్యక్రమం'లో ఆమె మాట్లాడారు. ఉత్తరాలు రాయడం వల్ల ప్రేమానురాగాలు పెరుగుతాయని అన్నారు. అలాగే విద్యార్థులకు చదవడం, రాయడం కూడా వస్తుందని అన్నారు. అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. తెలుగు ఉపాధ్యాయుడు సయ్యద్‌షఫి పాల్గొన్నారు.

బీజేవైఎం ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా రాఘవ

బోనకల్లు, ఆగస్టు 20 : బీజేవైఎం రాష్ట్ర ఎగ్జిక్యూటీవ్ మెంబర్‌గా బోనకల్లు గ్రామానికి చెందిన యార్లగడ్డ రాఘవను ఎంపిక చేస్తూ ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చేవెళ్ల మహేందర్ మంగళవారం నియామక ఉత్తర్వులు విడుదల చేశారు. ఈ సందర్భంగా రాఘవ మాట్లాడుతూ బీజేవైఎం అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానన్నారు.

వ్యక్తిపై కత్తితో దాడి

రఘునాథపాలెం, ఆగస్టు 20: పాత కక్షల నేపథ్యంలో కత్తితో వ్యక్తిపై దాడి జరిగిన ఘటన మండలంలోని కోయచలక గ్రామంలో మంగళవారం జరిగింది. సీఐ ఉస్మాన్ షరీఫ్ కథనం ప్రకారం.. అదే గ్రామానికి చెందిన దనియాకుల సంగయ్య పొలం వద్ద ఉండగా అదే గ్రామానికి చెందిన నవీన్.. పాత కక్షను మనసులో పెట్టుకొని కత్తితో దాడి చేశాడు. దాడికి గురైన వ్యక్తి.. నవీన్‌పై గతంలో ఫిర్యాదు చేశాడని, దానిని దృష్టిలో పెట్టుకొని ఇప్పుడు దాడి చేసి ఉంటాడని సీఐ అనుమానం వ్యక్తం చేశారు. కాగా, నవీన్ కత్తితో వెళ్తున్న దృశ్యాలు గ్రామ సీసీ కెమెరాలో గుర్తించారు. దాడిలో సంగయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. విచారణ చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు.

రేపు చలో హైదరాబాద్

మాట్లాడుతున్న గోగుల సోములు

కొణిజర్ల, ఆగస్టు 20: సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర కమిటీ దళల వారీగా ఆందోళన పిలుపులో గురువారం చలో ఇందిరాపార్క్ (హైదరాబాద్)ను జయప్రదం చేయాలని మాస్‌లైన్ వైరా డివిజన్ నాయకులు గోగుల సోములు పిలుపునిచ్చారు. మంగళ